


## ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి జెసి



**సంగం డిసెంబర్ 4 ప్రభాతవార్త** సంగం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్,ఆర్‌డిఒ కరుణకుమారి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా శనివారం రోజే రెండు వేల ధరఖాస్తులు అందినట్లు జెసి తెలిపారు. ఈనెల8వ తేది వరకు నూతన ఓటర్ల నమోదు ధరఖాస్తుకు అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు లక్ష్మీప్రసన్న తదితరులున్నారు.

## హత్యకేసులో ముద్దాయి అరెస్టు : డిఎస్‌పి



**ఉదయగిరి డిసెంబర్ 4 ప్రభాతవార్త** ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ఉదయగిరి పోలీస్‌స్టేషన్‌లో కావలి డిఎస్‌పి ఎం వెంకటరమణ ఆదివారం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నవంబర్ 26 వ తేది సీతారామపురం వద్ద జరిగిన హత్యకేసులో ముద్దాయిని మెహరున్నీసాని అరెస్టు చేసినట్లు తెలిపారు. మెహరున్నీస్ అక్బర్ అనే వ్యక్తితో 17 సంవత్సరాలు క్రితం పెళ్లి జరగగా వారికి ఇద్దరు పిల్లలు కలిగి చీర్ల వ్యాపారం చేస్తు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈక్రమంలో కడపజిల్లా కాశీనాయన మండలం కొండ్రాజుపల్లికి చెందిన ఆంబోతు సుబ్బారావుతో పరిచయం ఏర్పడి అది వివాహేతర సంబంధంగా మారి వారిద్దరి సహజీవనానికి దారి తీసిందని తెలిపారు. వీరిద్దరి సంబంధం భర్త అక్బర్‌కి తెలవడంతో అతను ఇంటి నుండి వెళ్లి పోయాడని ,అతను మరలా తిరిగి వస్తాడన్న భయంతో మృతుడు సుబ్బారావుకి లక్షరూపాయాలు ఇస్తాను మన మధ్య నాభర్త అడ్డు తొలగించమని కోరినట్లు తెలిపారు. అప్పటి నుండి ఆమె భర్త అయిన అక్బర్ ఆచూకి ఇంతవరకు తెలియలేదని తెలిపారు. ఈక్రమంలో మృతుడు సుబ్బారావు తనకు రావల్సిన సుబ్బారావు తనకు రావల్సిన డబ్బులు ఇవ్వమని పిల్లల్ని వదిలివేసి తనతో రమ్మని శారీరకంగా మానసికంగా హింసించే వాడని ముద్దాయి తెలిపిం ది. అతని వల్లనే తన భర్త ఆచూకి లేకుండా పోయిందని మృతుడు పెట్టే బాధలు భరించలేక గత నెల 26 వ తేదిన డోలో650 మాత్రలు 23 మింగించి రాత్రి 10గంట సమయంలో 10 నిద్రమాత్రలు నీటిలో కలిపి త్రాగించి కొట్టి చంపి స్కూటీలో తరలించి పెట్రోల బంకుకు వెళిల 230 రూపాయాలకు పెట్రోల్ కొనుగోలు చేసి గత నెల 26 వ తేది రాత్రి 12 గంటల సమయంలో మృతుడు సుబ్బారావుని అతని స్కూటీని తగలబెట్టానని ముద్దాయి తెలిపింది. అతని వద్ద ఉన్న సెల్‌పోన్ 37 వేల రూపాయాల నగదు తీసుకొని సుబ్బారావు శవం పూర్తిగా కాలినంత వరకు తెల్లవారు జామున 4 గంటల వరకు అక్కడే వుంది తరువాత అక్కడి నుండి పరారై పోయానట్లు డిఎస్‌పి వెంకటరమణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి సర్కిల్ సిఐ వి గిరిబాబు,సీతారామపురం ఎస్‌ఐ కిషోర్,మహిళా సిబ్బంది ఉన్నారు.

# దశాబ్దాల రైతులు కలను నెరవేర్చిన మంత్రి కాకాణి



**వెంకటాచలం డిసెంబర్ 4 ప్రభాతవార్త** దశాబ్దాల కాలంగా రామదాసుకండ్రి,ఇడిమేపల్లి,జంగాలపల్లి చెరువులకు పెడింగ్‌లో ఉన్న సాగునీరు కాలువ పనులు పూర్తి వ్యవసాయ సీజన్ కావడంతో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ఎట్టికేలకు ఆదివారం చేరువులకు నీరు విడుదల చేసి రైతులతో కలిసి చేరువులను పరిశీలించారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ సుమారు ఐదురు దశాబ్దాలుగా ఇడిమేపల్లి,జంగాలపల్లి, రైతులు సాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రదానంగా సన్న చిన్న,రైతులు బాదలు వర్ణనాతీతమన్నారు .ప్రభుత్వ పరంగా కాలువలను నిర్మించడంలో కోంత జాప్యం జరగడంతో ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాటను నిబెట్టుకునేందు సోంత నిదులతో మూడు కీలో మీటర్ల కాలువను పూర్తి రైతులకు సాగునీరు పంపిణి చేయడం ఆత్మ సంతృప్తినిచ్చిందిని మంత్రి తెలిపారు. రెండు పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్దాయిలో సాగు నీరు అందించే విదంగా కాలువను పూర్తి చేశామన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన దైర్యంగా రైతల కోసం నిలబడి ఇచ్చిన మాట ప్రకారం సాగునీరు అందించామన్నారు. రైతులకు సంబదించిన ఏ చిన్న సమస్య కూడ లేకుండా పరిష్క రించేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రములో తహశీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డిఈ ఠాగుర్, బాలు, సుదీర్, నాయకులు ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, ఈదగాలి ఎంపీటిసి సభ్యులు వేమారెడ్డి రఘనందన్‌రెడ్డి, సర్పంచ్ యశ్వని, ఎంపీటిసి రాపూరు అంకయ్య, భూపయ్య, నాగయ్య చెంచయ్య, పాల్గోన్నారు.

**రెండువ రోజు పూడిపర్తిలో గడపగడపకు కార్యక్రము**

మండలంలోని పూడిపర్తి గ్రామంలో రెండువ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రములో మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పాల్గోన్నారు. నాడు నేడు క్రింద పాఠశాల చేపట్టిన పనులను మంత్రి ప్రారంభించారు. ఎస్టీ,ఎస్సీ, బీసి, మైనార్టీ మహిళలకు అన్ని విదాల ప్రాదాన్యాత కల్పిస్తూ 50 శాతం, రిజర్వేషన్లు అమలు చేసి అనేక పదవులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. దివంగత మహనేత, రెండు అడుటగులు మందుకు వేస్తే, తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి, జనరంజిక పాలన అంది సూకతరని తెలిపారు. పూడిపర్తి గ్రామంలో సాగేనీటి సమస్యను పరిష్కరించేందు వాటర్ ట్యాంకును నిర్మించామ న్నారు .ప్రతి ఇంటికి వెళ్లీ పలకరించి సమస్యలు ఉంటే తెలు పాలని కోరారు. ఈకార్యక్రములో తహశీల్దార్ నాగరాజు, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, ఈదగాలి, ఎంపీటిసి వేమారెడ్డి రగనందన్‌రెడ్డిసర్పంచ్ దక్కలి శ్రావణి, దక్కలి రమణయ్యతదితరులు పాల్గోన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జ్ డీపీవో

**నెల్లూరు అర్బన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** జిల్లా పంచాయతీ ఇన్‌చార్జ్ అధికారిగా జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. డీపీవో ధనల క్ష్మీ అన్నమయ్య జిల్లాకు బదిలీ కావడంతో ఆ పోస్ట్‌లో ఎవరిని నియమించలేదు. దీంతో కలెక్టర్ చక్రధర్‌బాబు సీఈవో చిరంజీవిని డీపీవోగా బాధ్యతలు అప్పగించారు. వారితో పాటు గ్రామ వార్డు సచివాలయం ఇన్‌చార్జ్‌గా డీఆర్‌డీఎ పీడీ సాంబశి వరెడ్డి, స్పందన అర్జీల నోడల్ అధికారిగా సీపీవో సాలెమ్ రాజు, కోవూరు మండల ప్రత్యేక అధికారిగా పరిశ్రమల మేనేజర్ మారుతి ప్రసాద్‌ను కలెక్టర్ నియమించారు.

## జ్వరాలతో అల్లాడుతున్నాం

**చేజర్ల,డిసెంబర్4ప్రభాతవార్త:** వారంరోజులుగా జ్వరాలతో అల్లాడుతున్నాం.. జ్వరం తోపాటు కీళ్ళనొప్పులు, కాళ్ళనొప్పులు ఉన్నాయి... అంటూ చేజర్ల మండలంలోని మడపల్లి, బోడిపాడు, తిమ్మాయపాళెం, పాడేరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గత పదిరోజులుగా తీవ్రమైన జ్వరలు సోకి ఇంట్లోంచి కదల్లేని పరిస్థితి ఏర్పడిందని బాధితులు పేర్కొంటున్నారు. ఎన్ని మాత్రలు వేసుకున్నా నొప్పులు తగ్గడం లేదంటు న్నారు. ప్రతి ఇంటికి ఓ జ్వరపీడితులు ఉన్నారంటే ఆశ్చర్యపోవాల్సిన పని లేదంటు న్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడంతోపాటు వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి జ్వరాల బారినుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఓవైపు వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. ఇంట్లో నుంచి బయటకు వెళ్ళాలంటే ఆరోగ్యం సహకరించడంలేదు. ఆత్మకూరు, నెల్లూరులోని ప్రవేటు ఆసుపత్రుల్లో కొంతమంది చేరి ఉండగా మరికొంతమంది స్థానికంగా ఉన్న ఆర్ఎంపి వైద్యులను సంప్రదించి వైద్య చికిత్సలు పొందుతున్నారు. మండలంలోని వైద్య, ఆరోగ్య సిబ్బంది స్పందించి జ్వరాల బారినుంచి తమను కాపా డాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జిల్లా స్థాయి అధికారులైనా స్పం దించి గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాల బారినుంచి కాపాడాలని ప్రజ లు కోరుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో కండ్లకలక కూడా వ్యాపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# వరి వద్దంటే రైతుల గొంతు నొక్కడమే



**నెల్లూరు డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** వరిసాగుకు అన్ని వసతులు, అనుకూల వాతావరణం, వనరులు ఉన్న ఈ రాష్ట్రంలో వరి పండించవద్దంటే రైతులు గొంతు నొక్కేయడమేనని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రిసోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ సేద్యం అంటే ఏమిటో తెలియకుండా నకిలీ పత్రాలు, నకిలీ మద్యం, భూముల ఆక్రమణ లాంటి అక్రమ వ్యవహారాల్లో మునిగితేలే వ్యవసాయశాఖా మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదన్నాడు. కాకాణి ఆ శాఖకు మంత్రైనందుకు రైతులను వరి వేయడం మాని, పత్తి పండించమనడం వినడానికే ఆ మాట అసహ్యంగా ఉందన్నారు. దేశానికే తలమానికమైన ఆహార పంటను వరి వదిలేసి పత్తిసాగు చేయండని అనడం ఆ పంటల మధ్య తేడా ఏమిటో నీకు తెలుసా కాకాణిని చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించాడు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు మీకు తెలియడం లేదాని ఆయన మండిపడ్డాడు. కాకినాడు, కృష్ణపట్నం పోర్టుల నుంచి లక్షల టన్నుల బియ్యం విదేశాలకు ఎగుమతి జరుగుతు న్నాయన్నారు. 2021-22లో 66లక్షల టన్నులు, 2020-21లో 84లక్షల టన్నుల ధాన్యం ప్రభుత్వం కోనుగోలు చేశారని గుర్తు చేశారు. కృష్ణ, పెన్నా, గోదావరి డెల్టాల్లో ఉన్న అన్నపూర్ణ లాంటి ఆంధ్రాలో ధాన్యం కొనుగోళ్ళ పరిస్థితి అన్నారు. కనీస మద్ధతు ధరకు కూడా ధాన్యాన్ని కొనుగోలు చేయలేక రైతులకు పత్తి వేసుకోండని ఉచిత సలహాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ జగన్ ప్రభుత్వంలో ఆరుతడి పంటలు పండించే రైతుల పరిస్థితి అతి దమనీయంగా తయారైందన్నారు. కష్టాల్లో ఉన్న రైతుల పొల్లాల్లో అడుగుపెట్టని ఈ మంత్రి ఉచిత సలహాలు ఇవ్వడంలో ముందంజలో ఉన్నాడన్నారు. జగన్, కాకాణిలకి వరి సాగు చేసే రైతులంటేనే చిన్నచూపన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బిందు సేద్యానికి తెరదించారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణ కంటే 50 శాతం తక్కువ ధాన్యం కొనుగోలు చేస్తున్న మీరు రైతులకు వరి వేయవద్దని సూచిస్తారాని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు. కాకాణి.గోవర్ధన్‌రెడ్డికి తెలిసింది గోవా నుంచి నకిలీ మద్యం తెప్పించడం, నకిలీ పత్రాలు తయారు చేయించడం, గ్రావెల్, ఇసుక, అక్రమ మైనింగ్ చేసి దోచుకోవడం, మిల్లర్ల వద్ద డబ్బు గుంజుకోవడం తప్ప మరేమీ తెలియదన్నారు. అలాంటి వ్యక్తికి ఆ శాఖ ఇచ్చి జగన్ ఆ రంగాన్ని మొత్తాన్ని రైతులకు తీవ్ర నష్టాన్ని తీసుకొస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి



**మర్రిపాడు,డిసెంబర్4ప్రభాతవార్త:** 18సంవ త్స రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ కోరా రు. మర్రిపాడు మండలం నందవరంలో ఆది వారం ఆయన 39వ నెంబర్ పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మా ట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేర కు పోలింగ్‌బూత్‌ల వారీగా బిఎల్‌ఒల ద్వారా 6, 7,8 ఫారంలను తీసుకుంటారన్నారు. జిల్లా వ్యా ప్తంగా 2300పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. శనివారం నాటికి 2000క్లైమ్‌లు వచ్చాయన్నారు. గ్రా మీణప్రాంతాల్లో ఓటర్లు మార్పులు, చేర్పులకు సం బంధించి ఉత్సా హంగా ముందుకు వస్తూ ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారన్నారు. పట్టణ ప్రాం తాల్లో ఈప్రక్రియ వేగవంతంగా సాగడం లేదన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మర్రిపాడు మండలంలో చోటుచేసుకుంటున్న భూ ఆక్రమణలపై విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జెసి కూర్మానాథ్ తహసిల్దార్ హేమం త్‌కుమార్‌ను ఆదేశించారు. గ్రామంలో ఓటర్ల మా ర్పులు, చేర్పులకు సంబంధించి క్లైమ్‌లకు దరఖాస్తు చేసుకోవాలని విఆర్‌ఒల ద్వారా దండోరా వేయిం చాలని జెసి తెలిపారు. జెసి వెంట ఆత్మకూరు ఆర్ డిఒ కరుణకుమారి, తహసిల్దార్ హేమంత్‌కుమార్, ఆర్‌ఐ సురేంద్ర, నందవరం విఆర్‌ఓ తిరుమలరావ్ తదితరులున్నారు.



# ఓటర్ల సంఖ్యను గణనీయంగా పెంచాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా సర్వే చేపట్టి ఓటర్ల సంఖ్యను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం నగరంలోని ముత్తుకూరు బస్టాండు వంతెన సమీపంలోని జలవనరుల శాఖ కార్యాలయం, వీఆర్ లా కళాశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ క్లెయిముల వివరాలను సంబంధిత బిఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వచ్చే జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండబోతున్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాల్సిఉందన్నారు. జిల్లాలో జనాభాకు తగ్గట్టుగా ఓటర్ల నిష్పత్తి లేదని, తక్కువ ఉందని, అలాగే స్త్రీ పురుష ఓటర్ల లింగ నిష్పత్తి కూడా చాలా తేడాగా ఉందని దీనిని అధిగమించేందు కోసం పెద్ద ఎత్తున ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం 50 క్లెయిములు వచ్చేలాగా తీవ్రంగా కృషి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం జగనన్న విద్యాదీవెన పథకం కింద లబ్ది పొందుతున్న విద్యార్థుల వివరాలను తీసుకుని వారిలో ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి వెంటనే చేర్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఓటరు కార్డుకు ఆధార్ కార్డు నెంబరు అనుసంధానం కూడు నెల్లూరులో 60 శాతం పూర్తయిందని, మిగిలిన కార్డులను కూడా పూర్తిగా అనుసంధానం చేయాలని సూచించారు. ఇందుకోసం బూతు స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పని చేయాలని, లేకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర కమిషనర్ డి.హరిత, నెల్లూరు ఆర్డీవో మలోల, తహసీల్దారులు వెంకటేశ్వర్లు, నిర్మలానంద బాబా, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# రౌడీ రాజకీయాలు మానుకోకపోతే బుద్ధి చెపుతాం



**నెల్లూరు డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** రౌడీ రాజకీయాలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఇకపై దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని శ్రీధర్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా పోయిందని ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం వస్తుందనుకుంటే భక్షించే ప్రభుత్వం ఏర్పడిందని అజీజ్ ఆరోపించారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై మైనార్టీలపై అరాచకాలు, దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని విమర్శించారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఒక అరాచకశక్తిగా ప్రవర్తిస్తూ, కనీసం ఇంకిత జ్ఞానం లేకుండా ప్రవరి స్తున్నాడని మండిపడ్డాడు. ప్రతి నాయకుడిని విమర్శించే స్థాయి శ్రీధర్‌రెడ్డికి లేదన్నారు. రూరల్ నియోజకవర్గంలో దుర్యోధనుడు, దుశ్యాసన పాలనను శ్రీధర్‌రెడ్డి తలపిస్తున్నాడని ధ్వజమెత్తాడు. అల్లాబక్షు శ్రీధర్‌రెడ్డిని విమర్శించాడని అతనిని చంపాలని చూడడం సరికాదన్నారు. ఎమ్మెల్యే అందరూ తాగే మద్యం తాగుతావా లేకు గంజాయి ఏమన్నా తాగి స్పృహ కోల్పోయి నిర్ణయాలు తీసుకుంటున్నావని అన్నారు. అక్టోబర్ 17 రాత్రి అల్లాబక్షు, మాతంగి.కృష్ణలు ప్రయాణిస్తున్న కారుపై దాడి చేసి, వారు తప్పించుకోవడంతో కొండాయపాలెం వద్ద ఉన్న మాతంగి బైక్‌ను పెట్రోలు పోసి కాల్చడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విన్యాసాలు స్థానిక మహిళలు చూశారని చూసి అక్కడ నుంచి వెళ్ళిపోయి, ఆయన అనుచరులతో కృష్ణపై దాడి చేయించాడన్నారు. దాడి చేయడమే కాకుండా కృష్ణ గొంతు పై కత్తి పెట్టి పార్టీ మారుతావా లేదాని ఎమ్మెల్యే ఒక వీధి రౌడీలాగా ప్రవర్తిస్తున్నాడన్నారు. శ్రీధర్‌రెడ్డి వ్యభిచారి లాగా ప్రవర్తిస్తున్నాడన్నారు. పూజలు చేసినంత మాత్రాన దేవుడుకి సమాధానం చెప్పుకోక తప్పదన్నారు. దాడులు చేయడం, పెట్రోలు పోసి బండి తగులపెట్టడం అన్నీ సీసీ టీవీ ఫుటేజ్‌లు తమ వద్ద ఉన్నాయన్నారు. సాక్ష్యాలు అన్నీ పెట్టుకుని బయటకు తీయ్యకుండా కృష్ణ విషయంలో అట్రాసిటీ కేసు నమోదు అయిందని కౌంటర్ కేసు కింద దొంగ కేసు పెట్టారని అబ్దుల్ ఆరోపించాడు. హరికుమార్ గతంలో కూడా పడవల.సుధాకర్‌పై దాడి చేసి, తనపై దాడి చేసుకుని పోలీసుస్టేషన్‌కి వెళ్ళగా అక్కడ సీసీ ఫుటేజ్‌తో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎస్పీకి తెలియకుండానే సీఐ ఐదుమంది టీడీపీ నేతలపై దొంగ కేసులు బనాయించాడాని ప్రశ్నించాడు. రక్షించాల్సిన పోలీసులు ప్రజా భక్షులుగా తయారైయ్యారని ఆరోపించాడు.

దొంగ కేసులను పోలీసులు నమోదు చేస్తుండడంతో క్రైం రేట్ పెరిగిపోయిందన్నారు. అల్లాబక్షు నెల్లూరులో అడుగుపెతే చంపేస్తామని శ్రీధర్‌రెడ్డి బెదిరిస్తున్నా దన్నారు. వెంటనే దాడులకు గురైన వారికి సరైన న్యాయం చేయకపోతే ఎస్పీ, కలెక్టర్లపై ప్రైవేటు కేసులు పెడతామని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, నెల్లూరు. శ్రీనివాసులునాయుడు, మాతంగి.కృష్ణ, సాబీర్‌ఖాన్, కనపర్తి.గంగాధర్, అల్లాబక్షు, అన్నం. సుధాకర్‌గౌడ్, వెంకటలక్ష్మి, బాలకృష్ణ, శివకుమార్, నెల్లూరు. మురళి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్ల నిర్వాహకులకు నోటీసులు



**కావలి, డిసెంబరు 4 ప్రభాతవార్త** కావలి పట్టణంలో అక్రమ లేఅవుట్లు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర స్థాయిలో గండిపడింది. ఎటువంటి అనుమతులు లేకుండా కావలి మున్సిపాల్టీ పరిధిలో దాదాపు 200 పైచిలుకు ఎకరాలలో అక్రమ లేఅవుట్ల వెంచర్లు వెలిశాయి. ఈ అక్రమ లేఅవుట్లలో దాదాపుగా యథేచ్ఛగా ప్లాట్లు అమ్మకాలు సాగించారు. నుడా అధికారులు, మున్సిపల్ అధికారులు అక్రమ లేఅవుట్లపై దృష్టి సారించడం, చూసిచూడనట్లు వ్యవహరిస్తూ వారి అవసరాలు తీర్చుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటువంటి తరుణంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అక్రమ లేఅవుట్లపై కొరడా ఝుళిపించారు. దీంతో టాస్క్‌ఫోర్స్ పేరుతో అధికారులు అక్రమ లేఅవుట్లు గుర్తించడంలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సంపాదించి పెట్టే కార్యక్రమం చేపట్టకపోతే సంబంధిత అధికారులపై చర్యలు గైకొనడం జరుగుతుందన్న మౌఖిక ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఇటువంటి తరుణంలో ఇటీవల ఆఘమేఘాలపై అక్రమ లేఅవుట్ల నిర్వాహకులకు కావలి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఒకరికి కోటి రూపాయలుపైన ఫెనాల్టీ కట్టాలని నోటీసు అందింది. దాంతో ఆ వ్యక్తి గుండె గుబేల్‌మంది. ఒక్కొక్క అక్రమ లేఅవుట్ వెంచర్‌లో పది మంది దాకా భాగస్తులు వుంటే అందరికి నోటీసులు ఇవ్వకుండా ఒకరి పేరుతోనే ఇవ్వడమేమిటని అధికారులను నిలదీస్తున్నారు. దీనిని బట్టి చూస్తే కావలి మున్సిపాల్టీ పరిధిలో వేసిన అక్రమ లేఅవుట్‌కు సంబంధించి వేసిన ఫెనాల్టీలు రాబట్టితే దాదాపు వంద కోట్ల రూపాయలుపైచిలుకు నిధులు వస్తాయన్న అభిప్రాయాన్ని ఒక అధికారి చెప్పడం జరిగింది. అయితే అక్రమ లేఅవుట్లలో ఎక్కువ శాతం అధికార పార్టీకి చెందిన నేతలవి కావడంతో ఇది ఎంత వరకు సాధ్యమవుతుందన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. నోటీసుల వరకైతే విడుదల చేశారు కానీ ఫెనాల్టీల వసూళ్ల ప్రశ్నార్ధకమే. ఇదిలావుంటే సందట్లో సడేమియా అంటూ నుడా శాఖ అధికారులు కొంత మంది ఇటీవల కావలికి వచ్చి అక్రమ లేఅవుట్ల నిర్వాహకులతో మంతనాలు సాగించినట్లు కావలిలో ప్రచారం జోరుగా సాగుతోంది. ఎకరాకు 50 వేల వరకు లంచం ఇవ్వాలని నుడాకు సంబంధించి కావలికి వచ్చిన అధికారులు బేరాలు సాగించి కొంత నగదు వసూలు చేసినట్లు కూడా ప్రచారం సాగుతుంది. కావలి అక్రమ లేఅవుట్ల విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కుతారా లేఅవుట్లను క్రమబద్ధీకరిస్తూ ఫెనాల్టీలు వసూలు చేస్తారా అన్నది వేచిచూడాల్సిందే. అయితే ఈ తంతు జరుగుతున్నా నేటికీ యథేచ్ఛగా అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. కాలువలు, వంకలు, చెరువులు, స్మశాన వాటికలు, నీటి పారుదల కాలువలు యథేచ్ఛగా లేఅవుట్లలో కలుపుకొని వ్యాపారం సాగిస్తున్న అధికారులు గాంధారి పాత్ర పోషిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా విని పిస్తున్నాయి.

## టిడిపి ఆధ్వర్యంలో ఓటర్ల చేర్పులు



**బుచ్చి డిసెంబర్ 4ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాను సారం,కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నేతృత్వంలో బూత్ పోలింగ్ కేంద్రంలో ఓటర్ల చేర్పులు తీసివేతలుపైన దృష్టిపెట్టినట్లు టిడిపి నాయకులు వల్లూరు శ్రీనివాసులు, బూత్ ఇన్చార్జి దశరధ్‌కుమార్ తెలిపారు.కొత్తక ఓటర్లను చేర్పిసు_న్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలువాయిలో మెగా ఉచిత వైద్యశిబిరం



**కలువాయి డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కలువాయిలో బివిఎస్ఆర్ జడ్పిహైస్కూల్ నందు వరల విశ్వనాద్ చారిటబుల్ ట్రస్టు కలువాయి వారి ఆధ్వర్యంలో కీర్తి శేషులు వర్ల విశ్వనాద్ 24 వ జన్మదినం సందర్భంగా మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిబిరంలో నెల్లూ_రు ప్రముఖ హాస్పటల్ నుండి వైద్యులు 5 వందల మంది పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ప్రత్యేకంగా నెల్లూరు రాజశేఖర్ ఐ హాస్పటల్ వారి సహకారంతో 30 మందికి కండ్ల అద్దాలు అందజేశారు. అదే విధంగా 25 మందికి పైగా కంటి సమస్యలతో బాదపడుతున్న పలువురికి మెరుగైన చికిత్స అందించేందుకు హాస్పటల్‌కి తరలించారు. మండలం నుండి ఉచిత వైద్యశిబిరానికి వచ్చే పలు గ్రామాల వారికి వాహన వసతిని రోగులందరికి మద్యహ్నా బోజన వసతిని నిర్వాహకులు అందజేశారు. అనంతరం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొండయ్య వైద్యులని సన్మానించి సత్కరించారు.ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ వర్ల చినబాలకొండయ్య,ట్రస్టీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ రద్దు దారుణం



**కావలి రూరల్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మైనార్టీ విద్యార్థులు ఆర్థికంగా ఎంతో వెనుకబడిన వారికి ఇచ్చే స్కాలర్‌షిప్‌లు రద్దు చేయడం దారుణమని వెంటనే కేంద్ర ప్రభుత్వం పునరుద్దరించాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజె) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రఫీ అహ్మద్ డిమాండ్ చేశారు. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇప్పటికే మైనార్టీ వర్గ ప్రజలు ఉపాధి లేక వచ్చే కొద్దిపాటి స్కాలర్‌షిప్‌లతో చదువులు సాగిస్తున్నారన్నారు. మైనార్టీ విద్యార్థులకు ఆ చదువు కూడా అందకూడదనే దురాలోచనతో కేంద్ర ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ రద్దు చేసిందని తెలిపారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు, మైనార్టీ వర్గాలకు ఉపాధి, విద్య అందకుండా చేస్తుందని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు తీవ్రంగా ప్రతిఘటించాలని కోరారు. ఇప్పటికైనా మైనార్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను కేంద్ర ప్రభుత్వం పునరుద్దరించి మైనార్టీల అభివృద్ధికి పాటుపడాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా బిజెపి భాస్కర్‌రావు వర్ధంతి వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 4 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం కొత్త బస్టాండ్ సెంటర్‌లో దివంగతనేత బిజెపి బాస్కర్‌రావు 13 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ళ నరసింహులు, బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ మండల ప్రధానకార్యదర్శి కనిసిరి సీనయ్య, బిజెవైఎం మండలాద్యక్షులు గోలి సురేంద్ర, ఎస్‌సి మోర్చ మండలాద్యక్షులు నాగశాల తిరుపతయ్య, మండల కార్యదర్శి కోణం శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 4 ప్రభాతవార్త:** బోగోలు మండలం ఎస్వీపాళెం గిరిజన కాలనీలో ఆదివారం కాండ్ర సతీష్‌నాయుడు యువనేస్తం దాతృత్వంతో 230 మంది గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మాజా అట్రాసిటీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ మెంబర్ మాలకొండారెడ్డి మాట్లాడుతూ గిరిజనులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, విద్య ద్వారా పేదరికం నుంచి బయటపడవచ్చునన్నారు. భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ కె.సింహాద్రి రావు మాట్లాడుతూ కాండ్ర సతీష్‌నాయుడు యువనేస్తం ఆధ్వర్యంలో చలికాలంలో నిరుపేదలను గుర్తించి దుప్పట్ల పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. గిరిజన రాష్ట్ర జాగృతి వేదిక ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, కాకి తిరుపతయ్య జయంపు కనకయ్య, పీట్ల ప్రత్యూష్, ఇష్టాటి చెంచురెడ్డి, ఇష్టాటి సుబ్బారెడ్డి, అన్నంగి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ యంత్రానికి వితరణ రూ.5116లు



**కందుకూరు డిశంబరు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి ఆలయ పునర్ని ర్మాణానికి స్దానిక శాసనస భ్యు లు మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులు శరవేగంగా సాగు తు న్నాయి. ఇందులో బాగంగా శ్రీ అమ్మవారి పాదాల చెంతప్రతిష్ఠింపచేసే స్వర్ణ యంత్రానికి జాజుల బాలకృష్ణ సతీమణి రోడ్డు డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరక్టర్ జాజుల లావణ్య రూ.5116లను నిర్మాణ కమిటీ సభ్యుల ఆవుల మాధవరావుమాదాల మాల్యాద్రి, కె.మాలకొండయ్యలకు ఆదివారం అందచేశారు.

## శ్రీకృష్ణ విగ్రహం కొరకు బిక్షాటన



**కలువాయి డిసెంబర్ 4 ప్రభాతవార్త** మండలంలోని తోపుగుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీకృష్ణ దేవాల యంలో శ్రీకృష్ణ స్వామి వారి నూతన విగ్రహం కొరకు గ్రామానికి చెందిన యాదవ్‌ల ఆధ్వర్యంలో కలువాయిలో సాంప్రదాయ బద్దంగా భిక్షటాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వ హించారు.శ్రీకృష్ణ భగవానుడి చిత్రపటాలను వాహనాలకు అలంకరించి గోవింద కృష్ణజై... గోపాలకృష్ణ జై అంటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తు పలు చోట్ల భిక్షాటన నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత శ్రీకలువాయమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమాన్ని కొనసాగించారు.భక్తులందరు చేయూతనిచ్చి స్వామి మహోత్తర కార్యక్రమానికి భాగస్వాములు కావాలని సత్సంకల్పంతో భిక్షాటన నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.తోపుగుంట గ్రామంలో సుమారు 60 లక్షల వ్యయంతో నేర్మించనున్న శ్రీకృష్ణభగవానుడి ఆలయానికి ఎదువంశస్తులతోపాటు గ్రామంలో అందరి సహకారం కూడా అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఫిబ్రవరి మాసానికి స్వామి వారి విగ్రహ ప్రతిష్టకు సన్నాహాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కోమాలో గిరిజన మహిళ- ఆదుకోవాలని వేడుకోలు



**కోవూరు,డిసెంబరు 4 ప్రభాతవార్త :** పోతిరెడ్డిపాలెం తిప్పగిరిజన కాలనీకి చెందిన ఓ గిరిజన మహిళ రెండవ కాన్పు మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆ మహిళ ప్రస్తుతం కోమాలోకి వెళ్లడంతో ప్లేట్‌లెట్స్ అవసరమైంది. అసలే ఆ కుటుంబం నిరుపేదలు. జిల్లాలోని దాతలు ఆ గిరిజన మహిళ ప్రాణాలు కాపాడేందుకు సహకరించాలని పోతిరెడ్డిపాలెం ఎంపీటీసీ సభ్యులు నాగరాజు వేడుకుంటున్నారు. ఇప్పటకే తమ అశోక్‌రెడ్డి సేవా సమితి ద్వారా తాము కొంతమేర సహాయం ఆ కుటుంబానికి అందించామని, జిల్లాలోని దాతలు స్పందించి ఆ గిరిజన మహిళను ప్రాణాలతో కాపాడుకునేలా సహకరించాలని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు. దాతలు 9177927349 అనే నెంబర్‌కు సంప్రదించి ఫోన్‌పే ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో దుప్పట్లు ఇచ్చి చలిగాలుల నుంచి రక్షించండి



**బిట్రగుంట, డిసెంబరు 4 ప్రభాతవార్త:** జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులు చలిగాలులకు వణుకుతున్నారని వారికి దుప్పట్లు ఇచ్చి చలిగాలులు, దోమల బెడద నుండి రక్షించాలని జిల్లా దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. ఆయన బోగోలులో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 80 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు వున్నాయని అయితే వారికి ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి దుప్పట్లు పంపిణీ చేయలేదన్నారు. అంతేకాకుండా సంక్షేమ వసతి గృహాలలో 2018 సంవత్సరంలో వున్న మెను రేటే నేటికి కొనసాగిస్తున్నారని తెలిపారు. అప్పటి ఇప్పటికి వంట గ్యాస్ నుంచి నిత్యావసర ధరలు వరకు అన్ని పెరిగిపోయాయన్నారు. దీంతో సంక్షేమ వసతి గృహాలలో అరకొరగా చాలిచాలని ఆహారం విద్యార్థులకు పెడుతున్నారన్నారు. సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకు ఇచ్చే మెను తదితర వస్తువులు సక్రమంగా ఇవ్వకుండా విద్యాదీవెన పేరుతో నిధులను మళ్లించి తల్లుల ఖాతాలలో నిధులు జమ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ వసతి గృహాలన్ని సంక్షోభ వసతి గృహాలుగా మారాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరుమార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అభినందనీయం



**కావలి రూరల్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం సాయిబాబా ఆలయం వద్ద నూతనంగా ప్రారంభించబోతున్న శ్రీవాల్మీకి యోగా కేంద్రంలో ఆదివారం 41 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాల్మీకి యోగా కేంద్రం గురువులు డాక్టర్ బి.టి.విజయలక్ష్మి, డాక్టర్ టి.మాధవిలత, డాక్టర్ కె.ఆనంద్‌కుమార్, సం యుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్రులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్బంగా డాక్టర్ టి.మాధవిలత మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒక సంవత్సరంలో వెయ్యి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే నినాదంతో మొదలైన కార్యక్రమం ద్వారా ఆదివారానికి 955 మొక్కలు నాటడం పూర్తయిన సందర్బంగా గంగపట్నం సురేంద్రను అభినందిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షులు సురేంద్రకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం



**వింజమూరు,డిసెంబర్4ప్రభాతవార్త :** వింజమూరులోని వేదగాయత్రి అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప భక్తులకు లెక్కల శ్యామల జ్ఞాపకార్థం లెక్కల సుధాక ర్‌రెడ్డి-సంధ్యారాణిలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలోని శివునికి అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించారు. వినాయకుని అష్టోత్రం, సుబ్రహ్మణ్య స్వామి అష్టోత్రం, అయ్యప్పస్వామి పూజను శాస్త్రోకంగా నిర్వహించారు. కర్పూరహారతి నిచ్చారు. ఈసం దర్భంగా లెక్కల సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండ లంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మాల, శివమాల, గోవిందమాల, దుర్గాదేవి మాలలు ధరించారన్నారు. వింజమూరులోని అయ్యప్పఆలయాల్లో ప్రతిరోజూ దాతల సహకారంతో అన్నదాన కార్యక్ర మాలను విరివిగా నిర్వహించారన్నారు. ఈకార్యక్రమంలో లెక్కల వెంకట జితేంద్రకుమార్‌రెడ్డి, వెంకటపవన్ కుమార్‌రెడ్డి, వెంకట మేఘన,భోగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, భోగిరెడ్డి తిరుపాలురెడ్డి, గురుస్వాములు పాల్గొన్నారు

## పారిశుధ్యం మెరుగుకై చర్యలు




**వింజమూరు,డిసెంబర్4ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీలోని తక్కెళ్ళపాడులో పారిశుధ్యం మెరుగుకై చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ రొడ్డా వెంగమ్మ ఆదేశాల మేరకు పంచాయతీ పారిశుధ్య కార్మికులు తక్కెళ్ళపాడులో రోడ్డు కిరువైపులా ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. మురుగునీటికాలువలో పూడిక తీయించారు. మురుగునీరు నిల్వ లేకుండా చేయడంతో దోమలు వృద్ధి చెందవన్నారు. వార్డు సభ్యులు గజేంద్ర, హరిత రాయబారి పుల్లయ్య, వైసిపి నాయకులు ఎనిమిరెడ్డి కొండలరావ్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి ప్రణాళికా శిక్షణ

**జలదంకి,డిశంబర్4,ప్రభాతవార్తః** స్దానిక ఎం.పి.డి.ఓ కార్యలయ సమావేశపు హాలులో సోమవారం అభివృద్ధి ప్రణాళికా శిక్షణాకార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపి.డి.ఓ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఉదయం ప్రారంభమయ్యే శిక్షణలో అందరు ఎం.పి.టి.సిలు,సర్పంచ్‌లు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొని సిద్దంచేయు అభివృద్ధి ప్రణాళికలలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## చుక్కల భూముల తొలగింపు తంతు పూర్తి చేయాలి!




**కావలి, డిసెంబరు 4 ప్రభాతవార్త**

చుక్కల భూముల తంతును తొలగించేందుకు ఇంకెంత కాలం పడుతుందని, ఇక ఆగలేమని ఇప్పటికైనా తమ ఆస్తులకు స్వేచ్ఛ కల్పించకపోతే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని కావలి జనతాపేట చుక్కల భూముల బాధితుల పోరాట కమిటీ నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ నార్తు జనతాపేటలోని ప్రభాకర్ కోచింగ్ సెంటర్ భవనంలో ఆదివారం చుక్కల భూముల బాధితుల పోరాట కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు 40 మంది పాల్గొన్నారు. ఈ పోరాట కమిటీ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద, కోకన్వీనర్లు ఆర్.కోటిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. 1954లో కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతూ రిజిష్ట్రర్ చేసుకున్న ఇళ్లు, ఇళ్ల స్థలాలను 2018 సంవత్సరంలో వీటన్నింటిని చుక్కల భూముల జాబితాలో చేర్చారన్నారు. తమ ఆస్తులను అవసరాల కోసం అమ్ముకోలేని దుస్థితిలో వుండిపోయామన్నారు. ఇటువంటి పరిస్థితులలో వైసిపి ప్రభుత్వంలో ఐదారు నెలలుగా తాము ఎమ్మెల్యే, ఆర్డీవో, తహశీల్దార్‌లను కలవడం స్పందనలో అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. తమ ఆస్తుల్ని ఆంక్షల కోరల్లో నుంచి తప్పించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఇంత వరకు 2008/2 సర్వే నెంబరులోని ఇళ్ళ స్థలాలు, ఇళ్లను చుక్కల భూముల జాబితా నుండి తొలగించలేదన్నారు. 2007 సర్వే నెంబరులోని కొన్ని భూములను ఈ జాబితాలో నుంచి తొలగించారన్నారు. వారికి పని ఎట్లా జరిగిందో తెలియడం లేదన్నారు. ఈ ఏడాది అక్టోబరు 30వ తేది మంగళగిరిలో డిఆర్వోల సమావేశం జరిగిందన్నారు. ఆ సమావేశంలో ప్రభుత్వం నవంబరు 15వ తేది లోపల అన్ని చుక్కల భూములను జాబితా నుండి తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ జీవో కాపీని కూడా అధికారులకు ఇచ్చామన్నారు. ప్రభుత్వమే జీవో ఇచ్చి నెల రోజులు కావస్తున్నా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్లు ఏమి చేస్తున్నారని సభ్యులు ప్రశ్నించారు. అధికారులు మీనమేషాలు లెక్కపెట్టడం వెనుక వున్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. స్పందన కార్యక్రమాలకు పోరాట కమిటీ ర్యాలీగా వెళ్లి తమ డిమాండ్లను పరిష్కరించాలని అధికారులను నిలదీయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు చుక్కల భూములు బాధితులు రోడ్డున పడి ఉద్యమాలు చేపట్టక ముందు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## బలవంతంగా రైతుల భూములు తీసుకుంటే చూస్తూ ఊరుకోం

**గుడ్లూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమలకు స్థానిక రైతుల నుంచి పొలాలను ప్రభుత ం బలవంతంగా రిజిస్ట్రేషన్ ధరకు తీసుకోవడానికి ప్రయత్నిస్తుందని, రైతులు ఎవరికి భూమి ఇవ్వడానికి ఇష్టం లేని ఆ గ్రామ రైతులు కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుకి తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడ చాలా మొత్తంలో ప్రభుత్వం భూమి ఉన్నప్పటికి పరిశ్రమలను ప్రభుత్వ భూముల్లో స్థాపించకుండా రైతుల నుంచి భూములు తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో పోర్టు వస్తే తమ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని రైతులు ఆకాంక్షించారు. కానీ రైతులకు ఉపయోగపడకుండా పరిశ్రమల పేరుతో భూములన్ని తమ వైసీపీ పార్టీ నాయకులకు దక్కేలా ప్రయత్నిస్తుందని, రైతుల వద్ద నుంచి బలవంతంగా పొలాలు తీసుకుంటే రైతులు చేసే ఎటువంటి పోరాటినికైనా టీడీపీ మద్దతు ఉంటుందని నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చేవూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పైనీడి బ్రహ్మయ్య, పొట్టెల మురళి, కోటపనాయుడు, ఇరువురు ఉపేంద్ర, నూతలపాటి వెంకటేశ్వర్లు, గద్దగుంట శ్రీనివాసులు, పోలుగంగు కృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాహుకేతువుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మానుగుంట

ఉలవపాడు, డిసెంబరు 4, ప్రభాతవార్త కరేడు గ్రామంలోని శ్రీజ్ఞాన ప్రశూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు నూతనంగా రాహుకేతువులు, కాలభైరవు స్వామి, సుబ్రహ్మణ్యం స్వామివార్ల నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఈ నెల 7న విజయవాడలో బీసీ మహాసభ



**కందుకూరు డిశంబరు 4, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతృత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో నిర్వహించే 'జయహో బీసీ మహాసభను' జయప్రదం చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి కోరారు. ఈ నెల 7తేదీ ఉదయం 9గంటలకు విజయవాడ ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియంలో ప్రారంభించే ఈ సభకు బారీగా జనం తరలిరావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.ఈ మేరకు ఆదివారం ఆయన స్దానిక వైసీపీ కార్యాలయంలో స్దానిక బీసీనేతలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఆర్దికరాజకీయసామాజిక రంగాలలో పురోభివృద్ధి సాధించు నిమిత్తం వర్ణవర్గకులమతరాజకీయాలకతీతంగా అనేక పధకాలను అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. గతంలో బీసీలలోని కొంత మందికే అందే సంక్షేమఫలాలు నేడు అర్హత గల ప్రతిఒక్కరికి అందిస్తున్న ఘనత ఈ దేశచరిత్రలో గౌరవముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.ఇందులో బాగమే 45ఏళ్ల దాటిన ప్రతిఒక్కరికి చేయూత కార్యక్రమంతోపాటు, ఆసరా,అమ్మవడి,నన్నావడ్డి,ఫీజు రియంబర్స్‌మెంటు తదతర పధకాలన్నారు.వీటి ద్వారా సుమారు ఒక లక్షా డెబ్బయివేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.అయితే కొందరు ప్రతి పక్షనేతలు స్వార్ధరాజకీయాలతో తమకు ఇక అధికారం రాదన్న భయంతో చేస్తున్న దుష్ప్రచారానికి తెరదించే నిమిత్తం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బీసీజయహో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదు వైఎస్సార్ పార్టీకి వెన్నెముకలాంటివారనే ముఖ్యమంత్రి భావనను ఆయన విశ్లేషించా రు.సుమారు 6గం॥ పాటు బీసీలలో వివిధ హోదాల్లో ఉన్ననేతలతో ఆయన వేదిక పంచుకోనున్నట్లు మహీ ధర్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం నుంచి బారీగా జనం తరలిరావాలని ఈ సభద్వారా అనేక విషయాలు తెలుసుకోవాలని అన్నారు.ఇందుకు అవసరమైన విధివిధానాలను ఆయన బీసీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు కుంబాల క్రాంతికుమార్, నగళ్ల నారయ్య,ఆవుల మాధవరావు, జాజుల కోటేశ్వరరావు, కొచ్చర్ల కొండయ్య వైసీపీ నేతలు పరిటాల పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కార్డుదారుల ఇంటివద్దకే సరుకులు-వీఆర్వో నాయుడు



**వలేటివారిపాలెం డిశంబరు 4, ప్రభాతవార్త:** ప్రజాపంపిణీ వ్యవస్దద్వారా అందించే నిత్యావసర సరుకులను సకాలంలో కార్డుదారులుకు ఇంటివద్దకే చేరుసు_న్నట్లు నలదలపూరు వీఆర్వో నాయుడు తెలిపారు. ఆదివారం ఆయన మొబైల్ వాహనం ద్వారా నిత్యావసర సరుకులను డోర్‌డెలివరీ చేసు_న్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డుదారులుకు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఇంటింటికి సరుకులును అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.నిర్దిష్టపరిమాణంలో బియ్యంనుఅందిస్తున్నట్లు ఎండీటీ వాహన సిబ్బంది సురేష్, మన్నం శ్రీనివాసరావులు చెప్పారు.

## బీసీ మహాసభకు తరలిరండి- వైసీపీ

**వలేటివారిపాలెం డిశంబరు 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో నిర్వహించే 'జయహో బీసీ మహాసభకు' మండలంలోని బీసీ జనం బారీగా తరలిరావాలని మండల వైసీపీ నేతలు పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు కోరారు. ఈ నెల 7తేదీ ఉదయం 9గంటలకు ఈ సభ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. సభకు హాజరగు కార్యకర్తల సౌకర్యం నిమిత్తం వలేటివారిపాలెం నుంచి ఉదయం 5గం॥లకు విజయవాడకు బస్సు బయలుదేరునున్నట్లు చెప్పారు.స్దానిక శాసనసభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి పిలుపు మేరకు బీసీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ,జెడ్పీటీసీలు,వార్డు మెంబర్లు, డైరక్టర్లుతోపాటు ఇటు పార్టీలోనూ,అటు ప్రభుత్వంలోనూ వివిధహోదాల్లో గల బీసీ నేతలంతా ఈ సభకు తప్పనిసరిగా హాజరు కావాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు అత్తోటి చెన్నయ్య, గుత్తా ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఓటర్లుగా చేరండి



**వరికుంటపాడు,డిశంబర్4,ప్రభాతవార్తః** 18సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతివక్కరు ఓటర్లగా నమోదుచేసుకోవాలని తహసిల్‌దార్ అబ్దుల్‌హమీద్ అన్నారు.ఆదివారం జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరునమోదు క్యాంపును నిర్వహించారు.అందులో భాగంగ వరికుంటపాడు జట్.పి ఉన్నతపాఠశాలలో వున్నటువంటి పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఓటరు నమోదు కార్యక్రమంపై బి.ఎల్. ఒలకు తగిన సలహాలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు కలిగిన యువతీ,యువకులు సంబందిత దృవీకరణ పత్రాలతో ధరఖాస్తుచేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటితహసిల్‌దార్‌శ్రీనివాసులు,బిఎల్‌ఒలు శేషారెడ్డి, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

## పండుగలా వంటేరు జన్మదిన వేడుకలు



**జలదంకి,డిశంబర్4,ప్రభాతవార్తః**కావలి మాజీ శాసనసభ్యుడు ,వై.సి.పి రాష్ట్ర రాజకీయ సలహాకమిటి సభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన స్వంత మండలంలో ఆదివారం పండుగవాతావరణంలో జరుపుకున్నా రు. పలు గ్రామాలలోని వంటేరు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టడమే కాకుండా కేక్‌లు కట్‌చేశారు. స్వగ్రామమైన బ్రాహ్మణక్రాకలో వేణుగో పాల స్వామి,రామలింగేశ్వరస్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కేక్‌లు కట్‌చేసి స్వీట్లుపంచిపెట్టారు.అలాగే పంచాయతీ పరిధిలోని వంటేరు వరదారెడ్డి గిరిజన కాలనీలో వంటేరు అభిమాని సంజీవయ్య ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు.సర్పంచ్ సుధాకర్,వార్డు సభ్యులు వెంకటేశ్వరరెడ్డి,శివాలయం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పాండురంగారెడ్డి, గోవర్దన్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి తదితర అభిమానులు వేడుకలలో పాలుపంచుకున్నారు.

## మార్గశిరమాస అన్నదాన కార్యక్రమం



వింజమూరు,డిసెంబర్4ప్రభాతవార్త :వింజమూరులోని ప్రసన్నారెడ్డి నగర్‌లో వేంచేసియున్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో మార్గశిర మాస అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఉభయకర్తలుగా పైడాల కృష్ణారెడ్డి-శ్రీలత, మనీషా, శ్రీకాంత్‌రెడ్డిలు వ్యవహరించారు. ముందుగా అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యే క పూజలు , అభిషేకాలు నిర్వహించారు. పైడాల కృష్ణారెడ్డి తనయుడు ప్రసన్నరెడ్డి 25వ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు ప్రసాద్, వసంతరావ్, దేవర, టి.వి.మస్తాన్‌రెడ్డి, మనం హరీష్, వెలుగోటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన జడ్పిసిఇఒ



బుచ్చి డిసెంబర్ 4ప్రభాతవార్తబుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు పాఠశాలలో జరుగుతున్న ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి పరిశీలించారు. అక్కడ సిబ్బందితో ఓటర్ల నమోదు విషయం ఏలా జరుగుతుంది అన్న విషయాన్ని ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఒ నరసిం హారావు,విఆర్ఒ నరేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## జూదరులు అరెస్ట్



**అల్లూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని చేపల మార్కెట్ వద్ద ఆదివారం చింతపెంకులాట జూదం ఆడుతున్న నలుగురిని అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1300 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని జూదరులను స్టేషన్‌కు తరలించారు.

## ఎలక్షన్ క్యాంప్‌డేలో కావలి ఆర్డీవో



**అల్లూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు, నార్తుమోపూరు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఎలక్షన్ క్యాంప్‌డే సందర్భంగా కావలి ఆర్డీవో శీనానాయక్ పరిశీలించారు. ముందుగా అల్లూరు పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత బిఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఎన్.చెంచయ్య, కుమార్‌రాజు, కమిషనర్ పణికుమార్, బిఎల్‌వోలు, విఆర్వోలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,డిసెంబరు 4 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,దీనిని యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకున్నారని జెడ్పీ సీఈవో బి. చిరంజీవి అన్నారు. కోవూరు మండలం వేగూరు, పోతిరెడ్డి పాలెం, ఇనమ దుగు, కోవూరు ప్రాంతాల్లోని ఓటు నమోదు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న జనవరి 1వతేది నాటికి 18 సంవత్సరాలు నిండబో తున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి యువతలో అవగాహనపెంచి ఓటు నమోదు చేసుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ ఎం. పద్మజ ఉన్నారు.

## విద్యార్థుల్లో అవగాహన పెంచేలా దృష్టి సారించాలి



**కోవూరు,డిసెంబరు 4 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల్లో చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు ఈసుకోవాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి అన్నా రు.స్థానిక సర్కిల్ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠ శాలలో జరిగినసంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల బాగోగులు వారికి వివరించాలన్నారు. ఈ సమయంలో విద్యార్థులు కూడా చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చొరవ తీసుకోవాలన్నారు.

## కడప రాజకీయాలు కోవూరులో చెల్లవు



**కోవూరు,డిసెంబరు 4 ప్రభాతవార్త :** చంద్రబాబు సహకారంతో ఐదు సార్లు శాసనసభ్యునిగా ఒక సారి మంత్రిగా పనిచేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కడప రౌడీ రాజకీయాలను కోవూరులో చేస్తామంటే అవి చెల్లవని, అటువంటి తాటాకు చప్పుళ్లకు తెలుగుదేశం పార్టీ భయపడదని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డిఅన్నారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో ఆదివారం పార్టీ పిలుపు మేరకు ఇదేం కర్మ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రామతీర్థం గ్రామంలో తాము చేపట్టిన ఇదేం కర్మ కార్యక్రమానికి సమస్యలు చెప్పుకున్న రాజ్యలక్ష్మిని ఇతరులతో బోదిరించడం, అంతు చూస్తామని అనడం వైసీపీ రౌడీయిజాన్ని తలపిస్తుందన్నారు. టీడీపీ పాలనలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబునాయుడునే విమరి ్శంచడం సిగ్గు చేటన్నారు.ఉద్యోగాలు పీకేస్తాం, సంక్షేమం తీసేస్తాం,పింఛన్ పెరికేస్తాం అంటూ బెదిరింపులు చేయడం ఎమ్మెల్యేకు తగదన్నా రు.రాజ్యలక్ష్మి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. ఈ బెదిరింపులు,రౌడీయిజం, మాఫియాను చూసి కోవూరు నియోజకవర్గ ప్రజలు ఇదే కర్మరా అని అనుకుంటున్నారన్నారు.ఇప్పటికైనా ఆయన భాషను మార్చుకోవాలని హితవు చెప్పారు.రానున్నది తెలుగుదేశం పార్టీయే అని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డి. మురళి, ఎం.శ్రీధర్ నాయుడు,డి. సురేష్, పి. సుబ్రహ్మణ్యం, డి. వెంకటేశ్వర్లు,శంకర్‌నాయుడు, రాధయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,లేగుంటపాడు గ్రామసర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి,ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి,నాగరాజు, చెముకుల కృష్ణచైతన్య, బాల రవి, నాటకరాణి, వెంకట్,ఎం. సుధాకర్,సూరిశెట్టి శ్రీనివాసులు,నాగేంద్ర, వెంకటరమణమ్మ, హరిబాబు, జహంగీర్, శ్యామ్, మహేష్,తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



సైదాపురం, డిసెంబరు 4, ప్రభాత వార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఇదేం కర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తురిమెర్ల గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు రమణయ్య నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఇదేం కర్మ కార్యక్రమంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వైసీపీ పరిపాలనలో అభివృద్ధి లేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కరెంటు బిల్లులు, ఇసుక, బ్రాంది, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల తదితర సమస్యలపై ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధి కుంటుపడుతుందని, అదేవిధంగా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. వైసీపీ పరిపాలనపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబునాయుడును రానున్న ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. మండల టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెవివిలో యువతకు ప్రాధాన్యత కల్పించాలి




**కావలి, డిసెంబరు 4 ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాలలో యువత పాల్గొనేలా చేసి త ద్వారా సైన్స్‌పై ప్రజలకు అవగాహన పెంపొం దించాలని జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ బెజవాడ మాట్లాడారు. పాఠశాలలో, కళాశాలలో, పిజి సెంటర్స్‌లో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించి వారి ద్వారా ప్రజలకు తెలియజేద్దామన్నారు. జెవివి కార్యక్రమాలలో యువత, ప్రజలు పాల్గొనాలన్నారు.ఈ సమావేశంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, ట్రజరర్ సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, సహాయ కార్యదర్శులు వెంకయ్య, ఎస్.కె.ఖాదర్‌బాషా, ఇసి సభ్యులు చాకలకొండ శారద, జి.కళ్యాణి, హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గత నెలలో జరిగిన జెవివి వార్షిక ప్లీనరీ సమావేశాలపై సమీక్ష నిర్వహించారు.

## రాజ్యసభ సభ్యులు బిఎంఆర్‌కి తాము రుణపడి ఉంటాం



**నెల్లూరు టౌన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ప్రతిభ ప్రోత్సాహక సభ విజయవంతం అయిన సందర్భంగా ఆదివారం శాంతినగర్‌లోని నూర్‌బాషా, దూదేకుల, బిసి, ముస్లీం సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సభ జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నెల్లూరులో నూర్‌బాషా భవన్ నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి 50 లక్షలు ప్రకటించిన రాజ్యసభ్యులు బీదా మస్తాన్‌రావుకి నూర్‌బాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ నందు జరిగిన నూర్‌బాషా విద్యార్థినీ, విద్యార్థుల ప్రతిభ ప్రోత్సాహక సభకు ముఖ్య అతిథిగా బీద మస్తాన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో దాదాపు లక్ష మంది వరకు ఉన్న నూరుబాషాలకు జిల్లాలో నియమించు నామినేట్ పదవులలో ఒక్కరికి కూడా అవకాశం లేదని, నూరుబాషా కార్పొరేషన్‌లో నెల్లూరు జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని, బీద మస్తాన్‌రావుకి విజ్ఞప్తి చేశారు. పునవ్యవస్థీకరణలో జిల్లాకు చెందిన నూరుబాషాలకు, నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్, ఇతర స్థానిక సంస్థలలో తమ నూరుబాషా కులానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, బాబర్‌జాన్, హుస్సేన్ సాహెబ్, మస్తాన్ సాహెబ్, గౌరవ అధ్యక్షులు మహబూబ్ బాషా, సెక్రటరీ ఖాజా మస్తాన్, యూత్ కార్యదర్శి జహీర్, బుచ్చి మండల అధ్యక్షులు మౌలాలి, కోశాధికారి చిన మస్తాన్‌సాహెబ్, యూత్ సెక్రటరీ మౌలాలి (చిన్న), షకీరా, బీబీజాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ మేధావులతో రచ్చ



**నెల్లూరు టౌన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్‌పై మేధావులతో చర్చ జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరి తెలిపారు. ఈ రిజర్వేషన్ వలన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర స్థాయి సమావేశంలో విజయవాడలో అలంకార్ బిల్డింగ్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్‌రావు, జాజులపల్లి శ్రీనివాస్‌గౌడ్, కుమ్మర క్రాంతికుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రిటైర్డ్ ఐజీ హరికృష్ణ, రిటైర్డ్ జడ్జి సంజీవయ్య, మాజీ శాసనమండలి సభ్యులు భూదాటి రాధయ్య తదితర మేధావి వర్గం నాయకులు పాల్గొని చర్చ నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వే షన్‌పైన తాము వ్యతిరేకిస్తూ ఉంటే ఎలాంటి డేటా లేకుండా 10 శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా కుల జనగణ జరపమని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎందుకు ఆ దిశగా ప్రభుత్వాలు కదలడంలేదని నిలదీశారు. రౌండ్ టేబుల్ పైన మేధావులతో చర్చ నిర్వహించారు. వాళ్ల రిజర్వేషన్ న్యాయమైతే బీసీలకు రావాల్సిన 60 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా నుంచి సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకపాటి మాల్యాద్రి, రూరల్ నియోజకవర్గం అధ్యక్షులు రవీంద్ర, సిటీ కార్యదర్శి వాసు, తదితరులు ఈ సమావేశం పాల్గొన్నారని శ్రీహరి తెలిపారు.

## జనసేనలో భారీగా చేరిన యువత




**నెల్లూరు,డిసెంబరు4 ప్రభాతవార్త-విద్య** తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్ పేర్కొన్నారు. నగరంలోని స్థానిక 42వ డివిజన్ అధ్యక్షులు కంతర్ ఆధ్వర్యంలో ఆదివార జిల్లా జనసేనలో ముస్లీం మైనారిటి నాయకులు భారీగా చేరారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీబోమ్మ సెంటర్‌నుండి విఆర్‌సి సెంటర్‌వరకు భారీ ర్యాలిని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గనుగుల ముఖ్యఅతిదిగా పాల్గొని పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండుగా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రం లో రా క్షస పాలన సాగుతుందన్నారు. విద్యాలయాల్లో చిన్నారులపై అఘాయిత్యాలు జరగటం దారుణమ న్నారు. నింధితులకు శిక్షలకు సరేన శిక్ష సరైన సమయంలో పడకపోవటంతో కొత్త నిందితులు పుట్టుకు వ స్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పన్నుల పేరుతో, నూతన చట్టాలపేరుతో, రాజదాని వికేంద్రీ కరణ పేరు తో, నూతన జిల్లాల ఏర్పాటు పేరుతో, నూతన పాలసీల పేరుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. దేశంలో రాష్ట్రానికి పున్న పేరు ఖ్య తులు పూర్తిగా పోతున్నాయని, రాష్ట్రాని ్న అప్పుల పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఇంతటి క్లిష్టమైన పరిస్థితులనుండి రాష్ట్రాన్ని కాపాడగల నిస్వార్థ సేవకుడు తన అదినేత పవన్‌కళ్యాణ్ మాత్ర మేని, రాష్ట్రాబివృద్ధికి కాంక్షించే అందరూ తమ పార్టీకి మద్దతు నివా ్వలని కోరారు. గాంధీబోమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రారంభమైన ర్యాలీ వెంకటర మ ణహోటల్ సెంటర్ మీధుగా విఆర్‌సి వరకు సాగింది. అనంతరం అంబేద్కత్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పూసల మల్లేశ్వరరావు, అలేఖ్,రాజా కందర్, అమీన్, బన్నీ, హరి,డౌలాలీ, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలి



**మర్రిపాడు, డిసెంబర్4ప్రభాతవార్త:** ప్రభుత్వవసతిగృహాల్లో పరిస్థితి దయనీ యంగా మరిందని , సమస్యలతో బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులు ఉంటున్న వసతిగృహాల్లో సమస్యలతో సతమతమవుతున్నారని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి కోరారు. అనేక వసతిగృహాలకు శాశ్వత భవనాలు లేవని, మర్రి పాడు మండల కేంద్రంలో ఉండే వసతిగృహం కూడా శిథిలావస్థకు చేరు కుంటుందని, ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వసతిగృహాలను సందర్శిస్తుంటే అక్కడి పరిస్థితులు మనస్సును కలిచివేస్తుందన్నారు. వసతిగృహాలకు శాశ్వత భవనాలు నిర్మించి మౌళిక సదుపాయాలు కల్పించి బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులను చదువుకోవడంలో ప్రోత్సహించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

## పలు వివాహాలకు హాజరైన టీడీపీ నేతలు



**నెల్లూరు డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో దేవిశెట్టి.శివప్రసాద్ కుమారుడు వివాహానికి, ధనలక్ష్మీపురంలోని కేజీకే కళ్యాణ మండపంలో కొమ్మి.రమేష్‌నాయుడు కుమార్తెల వివాహాల్లో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటరమణారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు.శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి.రాఘవేంద్రరెడి, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజానాయుడులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## వైసిపి హయాంలో బిసిలకు పెద్ద పీట



**విడవలూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త** విడవలూరు మండలంలోని వరిణి,దండిగుంట, వీరారెడ్డిపాళెం ,గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నిర్వహించారు.ఈకార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతుగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆగష్టులో మొదలుపెట్టి ఇప్పటి వరకు 38 సచివాలయాలు తిరిగామని వీటి పరిధిలో 38 వేల 744 గడపలు తిరగడం జరిగిందన్నారు. ఇందులో ప్రత్యక్షంగా ప్రజల్ని కలుసుకొని సంక్షేమపథకాల గురించి ఆరా తీశారు. దండిగుంట పంచాయితీలో సోషల్ మీడియా కో కన్వీనర్ లఘుతోటి వినయ్ తల్లికి ఆపరేషన్ నిమిత్తం ఎన్ఎస్ఆర్ ట్రస్టు తరపున 20 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా వీరారెడ్డిపాళెంలో మాగుంట శ్రీనివాసులురెడ్డి నిధుల నుండి 5 లక్షల రూపాయాలతో బస్సుషెల్టర్ నేర్మించగా ఆదివారం దానిని ఆయన ప్రారంభించారు. 7వతేది ఉదయం 9 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీస్టేడియంలో బిసి మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మన నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత రాష్ట్రంలో బిసిలకు పెద్ద పీట వేశామన్నారు. వీరిలో సీతారమన్‌ని స్పీకర్‌గా, మంత్రి వర్గంలోకి ఎక్కువ మంది బిసిలను చేర్చడం మరియు కార్పోరేషన్‌లు వేయడం ప్రత్యేకంగా వెనుకబడిన తరగతుల వారిని గుర్తించడం జరిగిందన్నారు. చంద్రబాబు ప్రత్యేకంగా బిసిలకు చేసింది ఏమిలేదని అన్నారు.బాదుడే-బాదుడు కార్యక్రమం పెట్టగా ప్రజలు టిడిపి నేతల్ని ఆదరించుకోకపోగా చీదరించుకున్నారని ఎద్దేవ చేశారు. మరలా కొత్తపేరుతో ప్రజలలోకి వస్తున్నారని అన్నారు. టిడిపి పార్టీ సభ్యులు నైతిక విలువలు పాటించాలన్నారు. అయితే గడిచిన శుక్రవారం రామతీర్ధం పాటూరులో నటారు రాజ్యలక్ష్మి అనే మహిళా జగన్‌మోహన్‌రెడ్డిని దుర్భాషలాడుతు వెకిలి నవ్వులు నవ్విందని ఆవీడియోలు నేను చూశానని అన్నారు. రాజ్యలక్ష్మి భర్త పాటూరు పంచాయితీలో పంచాయితీ త్రాగునీరు మోటర్లు వేసే పనినుండి తొలగించామన్నారు. రాజ్యలక్ష్మి అనే మహిళ ఇప్పటి వరకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పొందిన లబ్ది అక్షరాల 5లక్షలా 18 వేలా 2 వందల 15 రూపాయాలు అని ఆయన చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో లబ్దిపొంది కూడా ఇలా మాట్లాడడం తప్పు అని వీరిని క్షమించబోమని శాసనసభ్యులన్నారు. నేను అనుకుంటే రేపు ఒకటో తేది నుండి ఒక్క పెన్షన్ కూడా ఆఇంటికి పోదని క్షమించి వదిలివేస్తున్నాని అన్నారు.ఇంత డబ్బులు మాప్రభుత్వం నుండి తీసుకొని పిచ్చివాగుడు వాగుతారా అని ఆయన ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో జడ్పిసిఇఒ చిరంజీవి, తహసిల్దారు చంద్రశేఖర్,ఎంపిడిఒ సుబ్రమణ్యం, ఎంఇఒ నాగపద్మ, జడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య,ఎస్ఐ ఆనంద బాస్కర్, మండల కన్వీనర్ బెజవాడ గోవిందరెడ్డి, మండల గౌరవాధ్యక్షులు నవీన్‌రెడ్డి, సర్పంచ్ బెల్లం కొండ శ్రీదర్, ఎంపిటిసి భక్త వత్సలం, వరిణి సర్పంచ్ ఆర్ మల్లికార్జునరావు,మాజీ సర్పంచ్ కాగులు మస్తానయ్య,మాజీ ఎఎంసి చైర్మన్ అచ్చుత్‌రెడ్డి,వ్యవసాయశాఖ అధికారి వెంకటకృష్ణయ్య,ఎపిఎం హరి, వైసిపి నాయ కులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించండి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** భూ ఆక్రమణదారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని ఆమంచర్ల గ్రామానికి చెందిన బాధితులు పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనారిటీలు ఆరోపించారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాధితులు కొందరు నెల్లూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో సామాన్యులకు సైతం న్యాయం దక్కే పరిస్థితిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాల క్రితం ఆమంచర్ల గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనారిటీలకు 600 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక్కొక్కరికి ఎకరా వంతున పంపిణీ చేయడం జరిగిందన్నారు. వర్షాభావం వలన పొలాలు బీడుగా మారాయని చెప్పారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనార్టిలకు భూములను విక్రయించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల ఆమంచర్ల గ్రామంలో ప్రభ భవిష్యత్తు ప్రణాళిక దృష్ట్యా పరిశ్రమను నెలకొల్పేందుకు సదరు 600 ఎకరాల భూమిని ప్రభుత్వమే తీసుకుని రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు పరిహారంగా ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో గ్రామంలోని బీడు భూములను కొన్న రైతులు తమ తమ పొలాలను ఆక్రమించుకుని తమపైనే కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై నెల్లూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. అయితే రూరల్ పోలీసుస్టేషన్ అధికారి బాధితులు, మహిళలు అనే విచక్షణ లేకుండా అసభ్యకర పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామంలోని ఒకరితో ములాఖాత్ అయిన ఎస్ఐ తమను బెదిరించి రాజీ కుదిర్చే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అవసరాల కోసం ఎప్పుడు అవసరం వచ్చినా తమ ఆధీ నంలో ఉన్నభూములను స్వచ్ఛంధంగా స్వాధీనం చేసేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు.ఈలోపు తమ పై భూ ఆక్రమణదారులు దౌర్జన్యం చేయ కుండా పెత్తనం చెలా యించకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితులైన ఓజిలి బుడ్డమ్మ, బిరదవోలు కృష్ణమ్మ, మన్నవరం శోభ, మందల లక్ష్మ మ్మ, మందల రత్న య్య, మోహన్, షేక్ గౌస్‌బాషా, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి



**నెల్లూరు,డిసెంబరు4 ప్రభాతవార్త-విద్య** ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య ప్రథమవర్ధంతి సందర్భంగా నెల్లూరుజిల్లా అర్భన్‌ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో నగరంలోని స్థానికపాండురంగ అన్నదాన సమాజంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యమఅతిధిగా ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర అధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్ పాల్గొని మాట్లాడారు. సమైఖ్యరాష్ట్రంలో రోశయ్య ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేపట్టిన అనేక కార్య క్రమాలు పేదలకు లబ్ది చేకూరిందన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఆర్యవైశ్యులకు దిశానిర్ధేశం చేస్తూ మార్గదర్శిగా నిలబడిన మహోన్నతవ ్యక్తి రోశయ్య అని కొనొయాడారు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన రోశయ్య నేడు భౌతికంగా మన మద్య లేకపోవటం విచారకరమని, ఆశయ ఆశయాల సాధక కోసం అందరూ పాటు పడాలని ఆయన కోరారు.అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్య వైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి బైసాని జ్యోతికృష్ణ, వొమ్మిన ఈశ్వర మురళీకృష్ణ, మోగల్లపల్లి కామాక్షిదేవి, పైడా సత్ యం, పాదరి బాలాజీ, బైసాని సత్యకృష్ణ, శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

